వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 2 ఆగష్టు 2025

# ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## సర్ధార్ రవీందర్ సింగ్

కరీంనగర్, ఆగస్టు 01(వాయిస్ టుడే): ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని సంఘమిత్ర ఆటో యూనియన్ కార్మికులతో కలిసి మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ కేక్ కట్ చేసి కార్మికులను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్ధార్ రవీందర్ సింగ్ వారికి అండగా ఉంటానని మాట్లాడుతూ ఆటో కార్మికుల కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సర్ధార్ రవీందర్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చాక మాట తప్పడం రేవంత్ రెడ్డికిఅలవాటుగా మారిందన్నారు-జిల్లాలోని ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు సర్ధార్ రవీందర్ సింగ్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం వల్ల ఆటో డ్రైవర్లు,వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని కార్మిక సంఘాలు సర్ధార్ రవీందర్ సింగ్ కి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు ఇస్తానని హామీ ఇచ్చిన 12వేల నెలసరి వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు.ఇవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనన్నారు సర్ధార్ రవీందర్ విమర్శించారు. ఎన్నికల ముందు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామన్న హామీ




ఇచ్చిన మోసం చేశారు. కానీ ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాటా మాట్లాడడం లేదు. ఆటోలు నడవక,బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారనీ వాపోయారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదనీ ధ్వజమెత్తారు.ఆటో కార్మికుల కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకుపాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చాక మాట తప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. కార్మికుల సంక్షేమం కోసం సర్ధార్ రవీందర్ సింగ్ ఎప్పుడూ పోరాటం చేస్తాడని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని, చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలనీ అన్నారు.రెండేళ్లుగా ఒక్కో కార్మికుడికి బాకీ పడ్డ రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుండా అమలు చేసే వరకు ఉద్యమ పోరాటం చేస్తామని మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ అన్నారు.




## తల్లిపాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్, ఆగస్టు 01(వాయిస్ టుడే): ఈ నెల ఒకటి నుండి 7 వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలలో తల్లిపాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఐసిడిఎస్,ఆరోగ్యశాఖసమన్వయంతో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య,పోషన్ అభియాన్ సిబ్బంది తల్లిపాల ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు సందర్శించి గర్భిణీలు,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యం తెలియజేయాలని, ముర్రుపాల ప్రాధాన్యత వివరించాలని అన్నారు.తల్లిపాల ప్రాముఖ్యతను వివరించే పోస్టర్లు బ్యానర్లు ప్రదర్శించాలని, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాల్లో,వార్డుల్లో అన్నప్రాసన,అక్షరాభ్యాసం, సీమంతం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటికి పర్యటిస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు.జిల్లాలోని వివిధ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లో ఉంటున్న 148 మంది పిల్లలకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కార్డులను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్డుల ద్వారా పిల్లలు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలను పొందవచ్చు.వీరికి ఎటువంటి రేషన్ కార్డు లేకపోవడంతో అధికారులు ఆరోగ్యశ్రీ కార్డును అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,జిల్లా వైద్యాధికారి వెంకటరమణ,మెప్మా పీడీ వేణుమాధవ్,జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి,డిసిపిఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్,పీవో శాంత ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



## గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి

### వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలు నాటిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 1: బోయినపల్లి మండలం మల్కాపూర్ లో ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవంలో భాగంగా గౌడ కులస్తులకు జీవనోపాధి అయిన ఈత మొక్కలను ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి నాటారు. మల్కాపూర్ కు ఎమ్మెల్యే రావడంతో మహిళలు ఎక్సైజ్ అధికారులు గౌడ కులస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో గౌడ కులస్తులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గౌడ కులస్తులకు జీవనోపాధి అయిన ఈత మొక్కలను నాటమని వాటిని సంరక్షించుకొని జీవనోపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్సై ప్రణీత్ గౌడ్,తాసిల్దార్ నారాయణ రెడ్డి ,ఎంపీడీవో జయశీల,ఏపీవో సబిత , ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ , సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,మండల అధ్యక్షులు మండల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి నాగుల వంశీ , ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి , జోగు రవీందర్, అక్కనపల్లి ఉపేందర్ కోరెపు నరేష్, ఉయ్యాల శ్రీనివాస్, కౌడగాని వెంకటేష్,తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 1: బోయినపల్లి మండలం తడగొండలోని ప్రభుత్వ పాఠశాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కావాల్సిన వసతులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాలలో బోర్ పని చేయడం లేదని తెలుపగా వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## బోయిన్పల్లి మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్లో బాల భవిత్ కార్యక్రమం ప్రారంభం



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 1: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశానుసారం ఈరోజు బోయినపల్లి మండలంలోని కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ లో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత పర్యవేక్షణలో బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య బృందం బాల భవిత కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య సూచనలు, హ్యాండ్ వాష్ టెక్నిక్, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థి విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ప్రతి విద్యార్థికి ప్రత్యేక ఆరోగ్యకార్డును కేటాయించి దానిలో విద్యార్థికి సంబంధించిన బ్లడ్ గ్రూప్, కంటికి సంబంధించిన పరీక్షలు, ఇతరత్రా ఆరోగ్యము కి సంబంధించిన పరీక్షల వివరాలు నమోదు చేసి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు.ఈ కార్యక్రమం కలెక్టర్ ఆదేశానుసారం ప్రతినెల రెండుసార్లు, ఈ విద్యా సంవత్సరం మొత్తం నిర్వహించబడతాయని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏం.ఎల్. హెచ్.పి డాక్టర్ విక్రమ్, డాక్టర్ వినూత్న, హెల్త్ సూపర్వైజర్ హేమలత ఆరోగ్య కార్యకర్తలు ఉషా దేవి, వరలక్ష్మి, తిరుమల,ప్రసన్న ,ఆశా కార్యకర్తలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, లింగవ్వ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లను సన్మానించిన సుడా చైర్మన్

కరీంనగర్, ఆగస్టు 01(వాయిస్ టుడే): మంచిర్యాల చౌరస్తాలోని లోకల్ ఆటో స్టాండ్ అసోసియేషన్ దండి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి డ్రైవర్లకు తినిపించి ప్రయాణీకులకు అనుకూలంగా మెలిగి ఉత్తమ ఆటో డ్రైవర్లుగా పేరు తెచ్చుకున్న కె అంజయ్య,కె మల్లేశం,శేఖర్ లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జితేందర్, మహేష్, సుదర్శన్, పరశురాం, శ్రీనివాస్, రాజేశం పాల్గొన్నారు.





## ఇచ్చిన మాట మీద ప్రకారం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కుటుంబానికి 50వేల రూపాయల చెక్కును అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 1: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న కొత్తకొండ మల్లేశం గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా చొప్పదండి ఎమ్మెల్యే సత్యం వచ్చి దహన సంస్కారాల కి తన వంతుగా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వ పరంగా అదుకుంటామని మాట ఇచ్చి మాట ఇచ్చిన విధంగానే శుక్రవారం 50 వేల రూపాయల చెక్కులు మల్లేశం కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. వారి వెంట తహసిల్దార్ నారాయణ రెడ్డి ఎంపీడీవో జయశీల బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, నాగుల వంశీ ,ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి ,కౌడగాని వెంకటేష్లు ఉన్నారు



## అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేయండి

### అప్పటికప్పుడే పరిష్కరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 1 : బోయినపల్లి మండలం మల్కాపూర్ లో వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలను నాటడానికి వచ్చిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మల్కాపూర్ గ్రామస్తులు కలిసి వారి సమస్యలను వివరించారు. కొంతమంది తమకు ఇల్లు మంజూరు కాలేదని ఎమ్మెల్యేకు చెప్పగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారు చెప్పిన సమస్యలను విని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు వెంటనే ఎంపీడీవో జయశీల ను పిలిపించుకొని మారుమూల గ్రామం అయినా మల్కాపూర్లో అరులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలని అప్పటికప్పుడే తెలియజేశారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, ఆగస్టు 01(వాయిస్ టుడే):రామడుగు మండలం వెలిచాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులతో కలిసి చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టమేడిపల్లి సత్యం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈత మొక్కలు నాటారు.



# చొప్పదండిలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

### కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ల అందజేత

### రైతుల ఖాతాలో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేయనున్న కేంద్ర మంత్రి

చొప్పదండి, ఆగస్టు 01(వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు,శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచింగా సైకిళ్లను పంపణీ చేస్తున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందులో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.ప్రధానమంత్రి “నరేంద్రమోదీ కానుక” పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, బీజేపీ నాయకులు హాజరుకానున్నారు.సైకిళ్ల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమం కాదు. బండి సంజయ్ కుమార్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్)నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ



సైకిళ్ల పంపిణీలో అవకతవకలకు తావు లేకుండా నేరుగా టెన్త్ విద్యార్థులకే అందాలనే లక్ష్యంతో ఆయా సైకిళ్లను సంబంధిత జిల్లాల కలెక్టర్లకు అందజేస్తున్నారు. వారి ద్వారా నేరుగా ప్రభుత్వ పాఠశాలల్లోని టెన్త్ చదివే విద్యార్థులందరికీ పంపిణీ చేస్తారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేలకుపైగా సైకిళ్లను బండి సంజయ్ పంపిణీ చేస్తున్నారు.ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్ల,హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది.ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లకు వెళ్లి టెన్త్ చదివే బాల,బాలికలకు నేరుగా సైకిళ్లను అందజేస్తున్నారు.చొప్పదండి నియోజకవర్గంలో ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టనున్నారు. చొప్పదండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. చొప్పదండి విచ్చేసిన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది లేకుండా దాదాపు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఉదయం 11 గంటలకు బండి సంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయనున్నారు. అంతకుముందు చొప్పదండి పట్టణంలో ‘ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్’కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేయనున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది.దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది.దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.